నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
శుక్రవారం 18 జులై 2025 పేజీలు 12

పేదలకు మంచి చేయాలంటే

# పదవులే కాదు మంచి మనసు ఉండాలి....

- మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే దేశం, రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుతుంది
- ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది
- రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్‌లో ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు
- బోనాలు, డప్పు చప్పుళ్లతో స్పీకర్‌కు ఘన స్వాగతం పలికిన మహిళలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 17):** పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని మీరందరూ ఈ విషయాన్ని గమనించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు మరియు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ మాఫీ మొత్తాన్ని స్పీకర్ అందజేశారు. మిగతా 3లో

## మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 17) ః మహిళలు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై డ్వాక్రా మహిళలకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళా సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం కూడా బాగుపడుతుందన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుందన్నారు. స్వయం ఉపాధి కోసం డ్వాక్రామహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. ప్రతి మహిళా శక్తివంతురాలుగా తయారు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా డీఆర్‌డీవో శ్రీలత, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, గోవిందమ్మగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్, అడిషనల్ డీఆర్‌డీఓ, డీపీఎం, నాలుగు మండలాల ఏపీఎంలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.



ఇందిరమ్మ ప్రభుత్వం మహిళల

# ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది

- చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 17): మేడ్చల్ నియోజకవర్గంలోని శామిర్ పేట శుభం గార్డెన్స్‌లో గురువారం 'ఇందిరా మహిళా శక్తి సంబరాలు' ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా 3లో

## ఆషాఢ మాసం బోనాల పండుగ ఉత్సవాల... సంబరాలు

- బోనాల పండుగ అమ్మవారి ఆలయాల సుందరీకరణకు చెక్కులు పంపిణీ
- ప్రభుత్వ సలహాదారులు ఆర్కర వేణుగోపాల్ రావుతో పాటు స్థానిక ఎమ్మెల్యే



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 17): ఆషాఢ మాసం బోనాల సందర్భంగా ఆలయాలకు చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు ఆర్కర వేణుగోపాలరావు తోపాటు టి యు ఎఫ్ ఐ డి సి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చెక్కులు అందజేశారు. మిగతా 2లో

# మొక్కలు నాటడం ఓ మహా యజ్ఞంగా చేపట్టాలి

▶▶ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ▶▶ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

▶▶ శాసనమండలి చిప్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య









శంకరపల్లి మేజర్ న్యూస్ (జులై 17) గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య లు అన్నారు. గురువారం రోజున మండలంలోని దొంతన్ పల్లిలో గ్రామపంచాయతీకి వెళ్లే దారిలో రూపాయలు 20 లక్షలతో పూర్తిచేసిన సిసి రోడ్డు ప్రారంభించి, అనంతరం మొక్కలు నాటారు. తర్వాత యూత్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. మొక్కలు నాటడం ఒక మహా యజ్ఞంగా చేపట్టాలని, ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కుంటి పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఏపీవో నాగభూషణం, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

### మూడు రోజులలో కేసును చేదించిన పోలీసులను అభినందించిన సీఐ శ్రీనివాస్ గౌడ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 17) ఆటో దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 14వ తేదీన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో ఒక ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటోను అర్ధరాత్రి సమయంలో దొంగిలించారు. ఈ మేరకు ఆటో పోగొట్టుకున్న వ్యక్తి శంకరపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న శంకరపల్లి పోలీసులు దొంగిలించిన వ్యక్తి గురించి గాలిస్తుండగా, వెంకీ పల్లి దగ్గర పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, దుర్గం చెరువుకు చెందిన రాజేంద్రప్రసాద్ (25), పోలీసులను చూసి ఆటోలో పారిపోతుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. వివరాలు ఆరా తీయగా, రాజేంద్రప్రసాద్ 2014 వ సంవత్సరం నుండి మద్యానికి బానిసై, తన జల్సా ల కోసం ఇప్పటికీ 14 సార్లు వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, చనుగోముల్, సదాశివపేట, పరిగి ప్రాంతాలలో ఆటోలు దొంగతనాలు చేస్తూ పలుమార్లు జైలు శిక్ష కూడా అనుభవించాడని తెలిపారు. తాను చివరగా సదాశివపేట పోలీస్ స్టేషన్లో ఒక కేసులో జైలు శిక్ష అనుభవించి, పది రోజుల క్రితమే విడుదల అయ్యాడని పోలీసులు తెలిపారు. గురువారం రోజున నిందితున్ని శంకర్పల్లి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు సైడ్ లాక్ వేసుకోవాలని సూచించారు. చాకచక్యంగా మూడు రోజులలో కేసును చేదించిన ఎస్సై శ్రీశైలం, కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగభూషణములను సీఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

## పెద్ద ఎల్కిచెర్ల లో ఘనంగా బి సి సేన గ్రామ కమిటీ ఎన్నిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:17): మండల పరిధిలోని పెద్ద ఎల్కిచేర్ల లో గురువారం నాడు స్థానిక మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశామని బోయ చెన్నయ్య తెలిపారు. బీ సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య మాట్లాడుతూ ఎవరు ఏ పార్టీ లో ఉన్న సరే మన బి సి ల. హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మన బి సి లు ఎప్పటినుంచో ఎన్నో పార్టీల జండల ను మోషమని ఇప్పుడు మన బి సి లు అందరూ ఐకమత్యంతో కలసి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారు, కానీ అందరం కలిసి రావాలని ఆయన కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి మన బి సి లు పెద్ద ఎత్తున బి సి సేన పార్టీకి జై కొడుతున్నారని చెన్నయ్య తెలిపారు. గ్రామ అధ్యక్షుడు గా పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు గా కార్తిక్, కమిటీ సభ్యులు గా అందరూ ఏక గ్రివాంగా ఎన్నికైనట్లు బోయ చెన్నయ్య తెలిపారు.

## ఆషాఢ మాసం బోనాల పండుగ ఉత్సవాల... సంబరాలు



**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ శ్రీ శ్రీ వెంకటేశ్వర ఆలయం నందు ఆలయ కమిటీ దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు అర్కర వేణుగోపాలరావు, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై అమ్మవారి ఆలయాల సుంద్రీకరణ కు 47 చెక్కులను అందజేశారు. అనంతరం వేణుగోపాల్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచిన బోనాల పండుగ జాతర సంబరాలు ఆలయాల సుంద్రీకరణలకు ఆగు ఖర్చులను ప్రభుత్వం అందజేయడం గర్వకారణగా ఉందన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 47 అమ్మ వారి గుడిలకు 17,89,000 రూపాయలు గల చెక్కుల ను లబ్ధిదారులకు అందజేశామని పేర్కొన్నారు. ఈ బోనాల పండుగ ప్రతి ఒక్కరు ఆనందంగా సుఖసంపదలతో జరుపుకోవాలని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి ప్రభుత్వాలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో బాలాపూర్ తాసిల్దారు ఇందిరా దేవి, డిప్యూటీ తాసిల్దార్, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

### మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జులై 17) : మండలంలోని నోముల- మంచాల ప్రధాన రహదారిపై మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని నోముల మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నుండి నోముల మీదుగా మండల కేంద్రానికి వెళ్లే మార్గం డబుల్ రోడ్డు కావడంతో వాహన దారులు అతి వేగంతో వాహనాలు నడుపుతున్నారని, వాహన దారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ రహదారి గుండా మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, బారీగేడ్లు ఏర్పాటు చేయాలని గతంలో ఎమ్మెల్యేను కలిసి విన్నవించినట్లు తెలిపారు. అయినా అధికారులో చలనం లేదని ఆరోపించారు. మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదని మండిపడ్డారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి చోట స్పీడ్ బ్రేకర్లు, బారీగేడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## గాలి గూడలో రైతు ప్రాణం తీసిన విద్యుత్ అధికారి నిర్లక్ష్యం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:17): మండల పరిధిలోని గాలి గూడ గ్రామంలో గురువారం నాడు రైతుల కు బోరు బావి దగ్గర విద్యుత్ సరఫరాను లైన్ ను ఎల్సి ఇవ్వమని స్థానిక లైన్ మెన్ చెన్నయ్య ను కోరగా లైన్ మెన్ చెన్నయ్య ఎల్సీ తీసుకొన్నాను మిరు పనులుచేసుకొమ్మని వారికి తెలిపారు. ఓ రైతు అతని పని పూర్తిచేసుకొని లైన్ మెన్ చెన్నయ్య, ఇంకో రైతుకు ఎల్సి ఇచ్చింది మర్చిపోయి విద్యుత్ సరఫరాను ఆన్ చేశారు. ఇంకొరైతు విద్యుత్ స్తంభం వైర్లపై పనులు చేస్తుండడం తో అరైతు స్తంభం పై నుండి కిందపడి మృతిచెందినట్లు స్థానిక ఎస్ ఐ. విజయ్ తెలిపారు. మృతుడు నర్సింలు మరణానికి కారణం లైన్ మెన్ చెన్నయ్య నే బాధ్యుడని ఎస్ ఐ. విజయ్ తెలిపారు మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి పంపించి లైన్ మెన్ చెన్నయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌ను పరామర్శించిన క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 17) : రాజకీయ కుట్రతోనే బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పై దాడి చేశారని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. ఖమ్మం జిల్లాలో శాంతియుతంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయనపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. దాడిలో గాయపడి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండేటి శ్రీధర్ ను గురువారం బోసుపల్లి ప్రతాప్ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ రాజకీయ కక్ష్య సాధింపుతో దళిత నేతలపై దాడులు చేస్తే సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాన్ని బహిర్గతం చేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉండి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించే వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బీజేపీ పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# పేదలకు మంచి చేయాలంటే
# పదవులే కాదు మంచి మనసు ఉండాలి....








**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ.... సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పీకర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబురాలలో సందర్భంగా పాల్గొన్న మహిళలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మనం మహిళలను అత్యంత గౌరవించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగనీ తెలిపారు.ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని,ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డి లేకుండా అందిస్తున్నట్లు ఆయనతెలిపారు.మహిళా సంఘాలకు అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన తెలిపారు. మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని సూచించారు.మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని, అందుకే ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు.రుణ భీమా, ప్రమాద భీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని, అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా మన వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండు వేల 987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల మిత్తీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో కుటుంబానికి భూమి ఉంటే ఎంత ఆత్మ గౌరవమో అదేవిధంగా రేషన్ కార్డు ఉంటే కూడా ఆ కుటుంబానికి అంతే ఆత్మగౌరవం అని ఆయన అన్నారు.తెల్ల రేషన్ కార్డులు తీసుకునే వారు పేదలు. రేషన్ కార్డుతో చౌకగా బియ్యం అందితే కుటుంబంతో కడుపు నిండా అన్నం తింటారని, కానీ గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని



ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారని,అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయని, కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నాం అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద భారం వేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక గాడిలో పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళం, పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేది. మీరు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలోనే మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సభాపతికి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సంఘాలకు చెక్కులను, అర్హులైన పేదలకు స్పీకర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, సేర్ఫ్ డైరెక్టర్ జాన్సన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీవో సభ్యులు జాఫర్, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, డిపిఎం ఎస్. శ్రీనివాస్ ,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జానకి తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ ప్రభుత్వం మహిళల
# ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది



మహిళలకు చెక్కుల పంపిణీ ...

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, నియోజకవర్గ కాం గ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ ఉద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి మద్దతుగా ఈ సందర్భంగా రూ.1.79 కోట్ల వడ్డీలేని రుణాలు, ఐదు మండలాల 619 సంఘాలకు రూ.38.86 కోట్ల బ్యాంకు రుణాలు, స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులకు రూ.3.19 లక్షల రుణబీమా చెల్లింపులు జరిపారు. వీటికి సంబంధించిన చెక్కులను మహిళల చేతులమీదే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,... "ఇందిరమ్మ ప్రభుత్వం మహిళల ఆర్థిక శక్తికరత కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. వడ్డీలేని రుణాలు, ఉచిత ప్రయాణ సౌకర్యం, గృహ నిర్మాణాలు, రూ.500 గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు ఇందుకు నిదర్శనం. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వావలంబిగా ఎదుగుతుండడం శ్లాఘనీయం. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి కుటుంబాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లే దిశగా ముందుకెళ్తోంది" అని అన్నారు.

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి మాట్లాడుతూ,... "స్వయం సహాయక సంఘాల వల్ల మహిళల జీవన ప్రమాణం మెరుగవుతోంది. ఇంతకుముందెప్పుడూ లేని విధంగా ప్రభుత్వం మద్దతు కల్పిస్తోంది. మహిళలు



ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విఫ్ డా. మహేందర్ రెడ్డి

ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం సమృద్ధికి దోహదపడాలి" అని అన్నారు.

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ,.. "మహిళల అభివృద్ధి గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది. ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను బ్యాంకుల మద్దతుతో వేగంగా పంపిణీ చేస్తూ మహిళల బలోపేతానికి కృషి చేస్తున్నాం" అని వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన మహిళలు,మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ పథకాల వల్ల తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వ్యక్తపరిచారు. చివరగా మహిళా సంఘాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాన్ని హర్షాతిరేకంగా ముగించాయి.



కార్యక్రమంలో...నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల మహిళలు, తదితరులు..

సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 జూలై 2025

# పీఎం ఫసల్ బీమా యోజన ఖరీఫ్ సీజన్ నుండి అమలు చేయాలి



### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన నేదునూరు రైతులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 17) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ఈ ఖరీఫ్ సీజన్ నుండి అమలు అయ్యేటట్లుగా చూడాలని రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గురువారం మాజీ కందుకూరు మండల సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరు గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తూ.... గతంలో వైస్సార్ హయాంలో గ్రామ, మండల యూనిట్ గా పంటల భీమా ఉండటంతో అతివృష్టి,అనావృష్టి, వనగండ్ల వానలతో పంటలు ఎండిన, పాడైపోయిన పంట నష్ట పరిహారం వస్తుంది అనే ధీమాతో రైతులు ధైర్యంగా ఉండేవారని తెలిపారు. 2019 లో కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన నుండి గతంలో రాష్ట్ర ప్రభుత్వం వైదొలగడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ఇప్పుడైనా త్వరగా ఫసల్ భీమా యోజన ప్రారంభించాలని కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. ఈ కార్యక్రమం లో కందుకూరు మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, సొసైటీ డైరెక్టర్ సాధ పాండురంగా రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గంగుల సురేందర్ రెడ్డి, నాయకులు అంకగల్ల బాలయ్య, జగన్,గంగుల వెంకట్ రెడ్డి,బుచ్చయ్య, వెంకట్ రెడ్డి,ఆంజనేయులు, రైతులు మత్యాస్ రెడ్డి, రామ్ రెడ్డి, చిన్నప రెడ్డి,పోషయ్య, యాదయ్య,జంగయ్య, సత్తయ్య, మల్లయ్య, శ్రీశైలం, రాములు,బాలకృష్ణ, బిక్షపతి,గోపాల్, రాంచెంద్రయ్య, చెన్నయ్య, రాజు, నేదునూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్ బోనాలకు బి జె ఎం సి కమిషనర్ డి ఇ ని ఆహ్వానించిన కమిటీ సభ్యులు

గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 17)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లో ఈనెల 20వ తేదీ నాడు నిర్వహించే బోనాల పండుగకు కమిషనర్ శరత్ చంద్ర, డి ఇ యాదయ్య ను ఆహ్వానించామని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైందవకోట ( హైదర్షకోట్ ) బోనాల కమిటీ సభ్యులముకమిషనర్ తో కలిసి దేవాలయాల వద్ద చేసే ఏర్పాట్ల పై చర్చించామన్నారు. గ్రామంలో ప్రతి యేటా బోనాలకు సుమారు 16 లక్షలు ఖర్చు అవుతుంది అని వెల్లడించారు. కార్పొరేషన్ నుండి కమిషనర్ దేవాలయాలకు సిరియల్ లైట్స్ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు భక్తులు చందాల రూపంలో 3.5 లక్షలు వచ్చాయన్నారు. మిగతా 12.5 లక్షల రూపాయలు బోనాల ఏర్పాట్లకు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఒప్పుకున్నారు అని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నగదును అందజేస్తున్నందుకు మాజీ డిప్యూటీ మేయర్ కు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెల్పామని వెల్లడించారు. ఆదివారం నిర్వహించే బోనాల పండుగకు భక్తులు భక్తిశ్రద్ధలతో పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ తమ కమిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకమిటీ చైర్మన్ చింతల వెంకటేష్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కదారి రవికాంత్ రెడ్డి ,వైస్ చైర్మన్ చేవెళ్ల నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూర్ణం నర్సింగ్ రావు ముదిరాజ్, కోశాధికారి సింగీతం దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## సబితాఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన బిఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 17): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల సమీక్ష సమావేశ కార్యక్రమానికి తుక్కుగూడకు విచ్చేసిన సందర్భంగా గురువారం తుక్కగూడ మున్సిపల్ కార్యాయలంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసూర్యగిరి ఎల్లమ్మ దేవాలయ కమిటి చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జె లక్ష్మయ్యయాదవ్, యూత్ అధ్యక్షుడు శామేల్ రాజ్,మాజీ కౌన్సిలర్లు బాదవత్ రవినాయక్,సప్పిడి లావణ్యరాజు,రెడ్డిగళ్ల సుమన్,నాయకులు నర్సింహ్మారెడ్డి, బూచ్చిరెడ్డి,వెంకట్‌రాంరెడ్డి,యాదగిరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 17): కేశంపేట మండలం లేమామిడి ప్రభుత్వ పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ మాదగౌని శ్రీశైలంగౌడ్ గురువారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. శ్రీశైలంగౌడ్ తన మేనకోడలు జ్ఞాపకార్థం విద్యా వాలంటీర్ లావణ్యకు ఒక నెల జీతం 5 వేలు, విద్యార్థులకు నోట్‌బుక్స్, టై బెల్టులు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బాత్‌రూంలు కట్టించాలని ఉపాధ్యాయులు శ్రీశైలంగౌడ్ కోరగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు శ్రీశైలంగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, మాజీ ఉపసర్పంచ్ మన్మథరెడ్డి, గ్రామ నాయకులు జగత్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, సురేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హరిశంకర్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలకు అద్దె చెల్లించకుంటే రద్దు చేస్తాం

### -జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 17) ఃఎస్సీ కార్పోరేషన్ కింద మంజూరైన దుకాణాల అద్దెలను చెల్లించకుంటే దుకాణాలను రద్దు చేస్తామని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి అన్నారు. చేవెళ్లలోని ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయాలను గురువారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ కింద గతంలో 5దుకాణాలను ఎస్సీ లబ్దిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులు దుకాణాల అద్దె సకాలంలో చెల్లించడం లేదని, బురాన్ విఠలయ్య రూ.19వేలు, కొజ్జెంకి రామస్వామి రూ.50వేలు, గజ్జెల ఈశ్వరయ్య రూ.34వేలు, గంగి యాదయ్య రూ.41వేలు, ఎం.యాదయ్య రూ.44వేలు అద్దె బకాయిలు ఉన్నాయని, ప్రతి నెల ఒక దుకాణానికి రూ.500చొప్పున ప్రభుత్వానికి అద్దె చెల్లించాల్సి ఉండగా 5మంది లబ్దిదారులు అద్దె చెల్లించడం లేదని తెలిపారు. ఈనెలాఖారులోగా అద్దె చెల్లించాలని నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అద్దెలు చెల్లించకపోతే దుకాణాలను రద్దు చేసి మరొకరికి కేటాయిస్తామని హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దుకాణాలు దక్కించుకున్న లబ్దిదారులు వారే నిర్వహించుకోకుండా ఇతరులకు అద్దె ఇవ్వడం చట్టరీత్య విరుద్ధమన్నారు. దుకాణాలను లబ్దిదారులే నిర్వహించుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రసాద్, యశ్వంత్, లబ్దిదారులు విఠలయ్య తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

★బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 17): బాలాపూర్ బోనాల పండుగ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదనీ అన్నారు. కాంగ్రెసు ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది, మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన పాల్గొన్నారు.

# చల్లంగా చూడమ్మా తల్లి

### బోనాల ఉత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 17):భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రజలందరినీ చల్లంగా చూడాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అమ్మవారిని కోరుకున్నారు. ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్ బోనాల ఉత్సవాలలో భాగంగా మహంకాళి, పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, కట్ట మైసమ్మ తల్లిని అమరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ఆయనకు అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఆషాడ మాసం బోనాలకు, తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజలు భక్తితో అమ్మవారికి బోనాలు సమర్పిస్తే, అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ సత్తయ్య, రవీందర్, బాబు, ఎల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం...

- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- మర్పల్లి కేజీబీవీ, సిరిపురం ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే
- మళ్ళీ సమస్యలు పునరావృత్తం కాకుండా చూడాలని డీఈవోను కోరిన మాజీ ఎమ్మెల్యే







**మర్పల్లి, మేజర్ న్యూస్ (జూలై 17):** కాంగ్రెస్ పాలనలో విద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. బుధవారం ఆయన అన్నంలో పురుగులు రావడం మరియు ఫుడ్ పోయిసన్ జరగడంతో మర్పల్లి మండల కేంద్రంలోని మర్పల్లి కేజీబీవీ మరియు సిరిపురం హాస్టల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ అనేది అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు ఎన్నో ప్రాణాలు బలి అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఫుడ్ పాయిజన్ జరిగిన తర్వాత విద్యార్థులకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో ప్రాణాల మీదకు వస్తుంది అన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ..? ఇప్పుడు ఎవరిని పంపాలి జైలుకు..?అని ఆయన ప్రశ్నించారు.ఫుడ్ పాయిజన్ అయిన వసతి గృహల్లో అందరు విద్యార్థులకు ముందస్తుగా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించి, మంచి వైద్యం అందించాలని కోరారు.మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ఆయన ప్రశ్నించారు.నాటి సంక్షేమ పాఠశాలలు నేడు దుర్భర స్థితికి వచ్చాయి.. దీనికి కారణం ఎవరు..? అన్నారు.చేతనైతే గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు, కల్తీలేని ఆహారం కోసం ధర్నాలు & రాస్తారోకోలు మరియు వసతి గృహల్లో పిల్లలకు కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు లాంటి సంఘటనలు సర్వ సాధారణ మైపోయాయన్నారు.

ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తిన, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా, పత్రికలు మరియు మీడియా ఎన్నిసార్లు తమ గళం వినిపిస్తున్నా విద్యాశాఖ మంత్రి లేని మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లేదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా... కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నా... చర్యలు మాత్రం లేవు ఎందుకు...? లేవన్నారు.ప్రభుత్వం ఇకనైనా కళ్ళు విప్పి చూడకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుంది కాబట్టి ఇప్పటికైనా కళ్లు తెరిచి పిల్లల భవిషత్తు కోసం ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మధుకర్, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బిగించిన మున్నాళ్లకే మూలకు చేరిన ఆట వస్తువులు...

▸▸ నాణ్యత లేని పనులు ▸▸ పట్టించుకోని అధికారులు



పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన నిధుల విలుగ, పథకం బోర్డు

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (జులై 17):** ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన పథకం ద్వార ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన చిన్నారుల ఆట వస్తువులు బిగించిన మున్నాళ్లకే మూలకు చేరాయి. మరి కోన్ని గ్రామాలల్లో ఆట వస్తువులు నాసిరకంగా ఉండటంతో పాఠశాల ఆవరణ నుండి పక్కదారి పట్టినట్లు సమాచారం. అయిన మండల అధికారులు అసలుకే పట్టించుకోరు. ముఖ్యంగా పెద్దేముల్ మండలంలో పర్మినెంట్ ఎంపీడీఓ, పర్మినెంట్ మండల విద్యాధికారి పోస్టులు ఇన్‌చార్జీల పానలతో కొనసాగుతుంది. దీంతో వారికి అదనపు బాద్యతలు ఉండటంతో వారు ఎటు న్యాయం చే యలేక పోతున్నట్లు తెలస్తుంది.

అదే పర్మినెంట్ ఎంపీడీఓ, పర్మినెంట్ ఎంఈఓ పోస్టులు భర్తి ఉంటే వారు ప్రశ్నించేవారని పలు గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లి తండ్రులు అంటున్నారు.పెద్దేముల్ మండలంలోని సుమారు 50 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఓ పాఠశాలకు సుమారు రూ.లక్ష నిధులతో ఎనమిది నెలల క్రితం పంచాయతి రాజ్ అధ్వర్యంలో చిన్నారులకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు.కాని అవి నాసిరకంగా పనులతో అవి మున్నాళ్లకే మూలకు చేరాయి. పెద్దేముల్ ప్రాథమిక, తట్టెపల్లి హరిజన్ వాడ, రాంసింగ్‌తండాతో పాటు పలు పాఠశాలల్లో బిగించిన ఆట వస్తువులు నాసి రకంగా ఉందటంతో త్వరలో పాడయ్యాయని విద్యార్థుల తల్లి తండ్రులు అంటున్నారు.


పెద్దేముల్ మండల రాంసింగ్‌తండాల్లో మూలకు చేరిన ఆట వస్తువులు

అంతేగాకుండా మరి కొన్ని పాఠశాలల్లో బిగించిన ఆట వస్తువులు సిమెంట్ పోవడంతో వాటిని కొంత మంది ప్రదానోపాధ్యాయులు వాటిని పాఠశాలల్లో భద్రంగా పెట్టారు. ఈ విషయమై సంబందిత అధికారులకు అడగితే బిగించిన కాంట్రాక్టర్‌తో మళ్లీ పనులు చేయిస్తామని చెప్పడం తప్ప వాటిని పట్టించుకునే నాథుడు లేరని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మళ్లీ పాఠశాల ఆవరణలో బిగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కీసర, మేజర్ న్యూస్,(జులై 17):** ఓ నిరుపేద కుటుంబానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును అందజేశారు. గురువారం కీసర బీఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్ నేతృత్వంలో లబ్ధిదారురాలు యాకరి అనిత భర్త మధు కుటుంబానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ. 23,500 చెక్కును అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారురాలు సోదరుడు కర్రె రాము పాల్గొన్నారు.



# ఘనంగా ఆషాఢ మాస బోనాలు





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17) కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆషాడ మాస బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పోతరాజు వేషాలు మరియు అమ్మవారి వేషధారణతో ఉన్న చిన్నారులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేం దుకు ఇలాంటి కార్యక్రమాలను ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, శైలజ, చైతన్య, శ్రీలత, అంగన్వాడీ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్


రెవెన్యూ దరఖాస్తులపై అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 17 ): తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో ముఖ్యమో గుర్తు చేసిన సబ్ కలెక్టర్, అన్నీ దరఖాస్తులపై త్వరితగతిన స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దేముల్‌కి 1,215 కొత్త రేషన్ కార్డులు

- త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగ పంపిణి
- తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 17): పెద్దేముల్ మండలానికి 1215 కొత్త రేషన్ కార్డులు వచ్చాయని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ గురువారం తెలియచేశారు. త్వరలో వాటిని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగ లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీల వారిగ వాటిని చేసి, ఏ గ్రామానికి ఎన్ని వచ్చాయి పూర్తి చేసి ,ఆయా గ్రామాల పంచాయతి అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు మండల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఫోర్జరీ చేసి నకిలీ వీలునామతో 125ఎకరాలపై కన్నేసిన వైనం


రిమాండ్డైన గుమ్మల జగన్మోహన్‌రెడ్డి

- కోర్టు ఆదేశాలతో చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు
- దాయాదుల ఫిర్యాదుతో పోలీసుల విచారణ
- నకిలీ వీలునామ సృష్టించిన ఇద్దరికి రిమాండ్, పరారీలో 6మంది

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 17) : ఫోర్జరీ చేసి నకిలీ వీలునామ సృష్టించి పట్టాదారు మృతి చెందాక 125 ఎకరాల భూములపై కన్నేశారు. పట్టాదారు బ్రతికుండగానే తమ పేరిట వీలునామ రాశాడంటూ క్లెయిమ్ చేశారు. రెవెన్యూ అధికారులను ప్రలోభపెట్టి, మేనేజ్ చేసుకుని ఫ్యామిలీ సభ్యుల ధృవపత్రం, వీలునామ సహాయంతో భూములను తమ పేరుపై బదలాయించుకున్నారు. అసలు వారసులము మేమంటూ దాయాదులు పోలీసులను ఆశ్రయించగా సివిల్ పంచాయతీ కోర్టుకు వెళ్లాలని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అవ్వగా కేసు విచారణలో వీలునామ నకిలీదని, పట్టాదారు సంతకాలు ఫోర్జరైనట్లు ఎఫ్ఎస్ఎల్ ద్వారా రుజువైంది. మృతి చెందిన పట్టాదారు సంతకాలను ఫోర్జరీ చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. సహకరించిన మరో ఆరుగురు పరారీలో ఉండగా న్యాయవాది అయిన మరొకరిపై చర్యలు తీసుకోరాదంటూ హై కోర్టు ఆర్డర్ ఉంది. చేవెళ్ల పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన పట్లోళ్ల అలియాస్ ముత్తెగారి ప్రతాప్‌రెడ్డికి పామెన రెవెన్యూ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో 125ఎకరాల వ్యవసాయ పొలం కలదు. ఇతనికి పెళ్లైంది. కానీ పిల్లలు,వారసులు లేరు. ప్రతాప్‌రెడ్డి 2018 అక్టోబర్ 9వ తేదిన మృతి చెందగా అతని భార్య అనసూయ అంతకుముందే చనిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం నందారం (ప్రస్తుత నివాసం హైదరాబాద్‌లో) చెందిన గుమ్మల జగన్మోహన్‌రెడ్డి అలియాస్ మోహన్‌రెడ్డి -సురేఖ దంపతులపై ప్రతాప్‌రెడ్డి బ్రతికుండగానే కోర్టులో సివిల్ కేసు వేశారు. ప్రతాప్‌రెడ్డికి సంతానం లేదు. నన్ను దత్తత తీసుకున్నారు. నాకు, నా భార్య సురేఖలకు నా తదనంతరం నా ఆస్తి, పాస్తులు, భూములు చెందుతాయంటూ 2017 డిసెంబర్ 3వ తేదిన ప్రతాప్‌రెడ్డి రాసినట్లు వీలునామ సృష్టించారు. కాగా ప్రతాప్‌రెడ్డి 2018లో అనారోగ్యంతో మృతి చెందాక సదరు వీలునామను జగన్మోహన్‌రెడ్డి, సురేఖలు క్లెయిమ్ చేసుకుని వ్యవసాయ భూములు బదలాయించుకోవడం, చేవెళ్లలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ప్రస్తుత ఎస్‌బిఐ)బ్యాంక్‌లో రూ. 19లక్షల పైచిలుకు నగదును డ్రా చేసుకోవడం జరిగింది. అయితే కథ ఇక్కడి వరకు బాగానే ఉంది. ఇక్కడే అసలు కథ మొదలైంది. పట్లోళ్ల బచ్చిరెడ్డికి బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డిలు ఇరువురు కుమారులు. బుచ్చిరెడ్డికి ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డికి వెంకట్‌రామిరెడ్డి సంతానం. అదేవిధంగా వెంకటరామిరెడ్డికి రామచంద్రారెడ్డి కుమారుడు కాగా రామచంద్రారెడ్డికి మహేష్‌కుమార్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి(రిటైర్డ్ ఆర్మీ ), నరేష్‌కుమార్‌రెడ్డి, హేమలత సంతానం. కాగా పైన పేర్కొన్న పట్లోళ్ల అలియాస్ ముత్తెగారి ప్రతాప్‌రెడ్డికి పైవారంతా దాయాదులవుతారు. ఐతే ప్రతాప్‌రెడ్డి-అనసూయ దంపతులకు సంతానం లేదు. మేమే దాయాదులం, అసలు వారసులమేమవుతామంటూ గుమ్మల జగన్మోణ్‌రెడ్డిని ప్రతాప్‌రెడ్డిని దత్తత తీసుకోలేదు. జగన్మోహన్‌రెడ్డి-సురేఖ, అతని సోదరులు నకిలీ వీలునామ సృష్టించారని ప్రతాప్‌రెడ్డికి దాయాదులైనా పట్లోళ్ల రామేశ్వర్‌రెడ్డి, అతని సోదరులు కోర్టును ఆశ్రయించారు. దాంతో 2023 సెప్టెంబర్ 7వ తేదిన చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది.


రిమాండ్డైన గుమ్మల సురేఖ

కేసు విచారణలో ప్రతాప్‌రెడ్డి బ్రతికుండగా ఓఎస్ నెంబర్ :72-2017లో గుమ్మల జగన్మోహన్‌రెడ్డి అతని సోదరులపై కోర్టులో కేసు వేశారు. ఆ సందర్భంలో ప్రతాప్‌రెడ్డి చేసిన సంతకాలు, ప్రతాప్‌రెడ్డి బ్రతికుండగా బ్యాంక్‌లో ఓపెనింగ్ ఖాతా, డిపాజిట్, పెన్షన్ తీసుకున్న సందర్భాల్లో చేసిన సంతకాలు, గుమ్మల జగన్మోహన్‌రెడ్డికి రాయబడినట్లుగా ఉన్న వీలునామాలోని సంతకాలను సేకరించి తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరెటరీకి పోలీసులు పంపించారు. ప్రతాప్‌రెడ్డి బ్రతికుండగా వివిధ రికార్డులలో చేసిన సంతకాలు, వీలునామాలో చేసినసంతకాలు ఎఫ్ఎస్ఎల్ విభాగం సరిపోల్చగా వీలునామాలో చేసిన సంతకాలు చనిపోయిన ప్రతాప్‌రెడ్డివి కావని తేలింది. వీలునామాలో చేసిన సంతకాలు ఫోర్జరీ అని ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వెల్లడించింది. వీలునామ సృష్టించి పట్లోళ్ల ప్రతాప్‌రెడ్డి సంతకాలు ఫోర్జరీ చేసిన గుమ్మల జగన్మోహన్‌రెడ్డి-సురేఖలు, సహకరించి వీలునామాలో గల మిగిత ఏడుగురు ఇందిరాదేవి, పట్లోళ్ల రామకృష్ణారెడ్డి, గుమ్మల ప్రసన్న, గుమ్మల అనంత్‌రెడ్డి, గుమ్మల ప్రభాకర్‌రెడ్డి, గుమ్మల సత్యనారాయణరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డిలపై కేసు నమోదు చేశారు. కాగా గుమ్మల జగన్మోహన్‌రెడ్డి, గుమ్మల సురేఖలను పోలీసులు అరెస్టు చేసి సంగారెడ్డిలోని కంది జైలుకు తరలించడం జరిగింది. ఇందిరాదేవి, పట్లోళ్ల రామకృష్ణారెడ్డి, గుమ్మల ప్రసన్న, గుమ్మల అనంత్‌రెడ్డి, గుమ్మల ప్రభాకర్‌రెడ్డి, గుమ్మల సత్యనారాయణరెడ్డిలు పరారీలో ఉండగా గుమ్మల మధుసూదన్‌రెడ్డి (న్యాయవాధి)పై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆర్డర్ ఉంది. ఈమేరకు కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై సంతోష్‌రెడ్డి వెల్లడించారు.

## మురుగునీటి శుద్ధి ప్లాంటు ను వేరే ప్రాంతానికి మార్చాలని తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన గంధంగుడా వాసులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 17)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ సర్వే నంబర్ 86 ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తున్న మురుగునీటి శుద్ధి ప్లాంటును వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన కేకే నగర్ ఫేస్ 2, విగ్నేశ్వర కాలనీ వాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే నగర్ ఫేస్ 2, విశ్వేశ్వర కాలనీ, బృందావన కాలనీ, దత్తాత్రేయ నగర్ కాలనీల ప్రజలు నివాసముండే ప్రాంతంలో మురుగునీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం స్థలాన్ని పరిశీలించిందని వెల్లడించారు. వేలాదిమంది ప్రజలు నివాసముండే ప్రాంతంలో ఎస్ టి పి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వలన తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లాగా ఆయన ఎమ్మార్వో కి ఫోన్లో ఎస్ టి పి ప్లాంట్ ను వేరే ప్రాంతం తరలించాలని తెలిపారు. అదేవిధంగా ఆ స్థలంలో ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు కొరకు ఇదివరకే ప్రతిపాదనలు ఉన్నట్లు గుర్తు చేశారు . ఎమ్మెల్యే సూచన మేరకు గండిపేట తసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వినతి ఇచ్చామన్నారు. సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ ప్లాంట్ ని వేరే ప్రాంతానికి మారుస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ.. సమస్యకు సహకరించిన ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ ,నార్సింగి మాజీ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ లక్ష్మీబాయి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్, కేకే నగర్ ఫేస్ 2 , విఘ్నేశ్వర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ బోనాల జాతర పండగ వాల్ పోస్టర్ ను విడుదల

★తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అర్కర వేణుగోపాల్ రావు, టి యు ఎఫ్ డి సి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 17): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అర్కర వేణుగోపాల్ రావు, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ల చేతుల మీదుగా ఆషాడ మాసం బోనాల పండుగ జాతర్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ శ్రీ శ్రీ వెంకటేశ్వర ఆలయం నందు బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల సుంద్రీకరణకు చెక్కులు పంపిణీ చేస్తూ, అదేవిధంగా బోనాల జాతర పండుగ వాల్ పోస్టర్ ను పలువురు చేతుల మీదగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి,టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 17): బడంగ్ పేట్ లోని 11 కేవీ ఫీడర్ లో విద్యుత్ కు అంతరాయం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఏర్పడుతుందని విద్యుత్ శాఖ లేనిన్ నగర్ ఏ ఈ రవికుమార్ ఒక పత్రిక ప్రకటన వెల్లడించారు. సమ్మర్లో ఉన్న విద్యుత్ సరఫరాల్లో అంతరాయం, నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు భీష్మ నగర్, షిరిడి ఎంక్లేవ్, గంగా రెడ్డి కాలనీ, సాయి గోకుల్, సాయి నగర్, రైతు బజార్, లేనిన్ నగర్, హుడా కాలనీ, అన్నపూర్ణ కాలనీ, బృందావన్ కాలనీ, చింతల్ కుంట, ఓల్డ్ లేనిన్ నగర్ విలేజ్, అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## 4నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు గ్రామపంచాయతిలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న తమకు రావాల్సిన 4 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. చాలిచాలని వేతనాలతో పనిచేస్తూ కుటుంబాలను పోశించుకుంటున్న మాకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుంటే తమ కుటుంబాలను ఎలా పోశించుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామపంచాయతిలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న క్షేత్రసహాయకులు వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ముద్ధం కృష్ణగౌడ్, ఏర్పుల రామకృష్ణ, పోలె జగన్, దశరథం, నబి, లాలయ్య, పి. ఈదయ్య, వెంకటయ్య తదితరులు ప్రభుత్వం ద్వారా తమకు రావాల్సిన 2024 సంవత్సర ఒక నెలతో పాటు ఈ యేడాది ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన వేతనాలు విడుదల చేయాలని కోరుతూ ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ఏపిఓ నర్సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పల్లా తిరుపతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వానమ్మా.. ఒక్క సారి వచ్చిపోవే..



పదిహేను రోజులుగా వరుణుడి జాడ లేకపోవడంతో వేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. వానా కాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కోసం రోజూ ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు గ్రామాల్లో రైతులు వర్షాలు కురవాలని వరుణ దేవున్ని వేడుకుంటున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఆకాశంలో నల్లటి కారుమబ్బులు కమ్ముకున్న దృశ్యం నోములలో కనిపించింది. - మంచాల, మేజర్ న్యూస్



బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 16)నార్సింగి గ్రామంలో బోనాల ఉత్సవాల్లో భాగంగా లక్ష్మమ్మ, పోచమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి.

# భగవద్గీతను జాతీయ గ్రంధంగా ప్రకటించాలి...

- బడి పిల్లల పాఠ్యాంశంలో భగవద్గీతను చేర్చాలని భగవద్గీతను జాతీయ గ్రంధంగా ప్రకటించాలి
- బడి పిల్లల పాఠ్యాంశంలో భగవద్గీతను చేర్చాలి
- గీతా వాహిని వ్యవస్థాపకురాలు శ్రీదేవి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 17): భగవద్గీతను జాతీయ గ్రంథంగా గీత వాహిని వ్యవస్థాపకురాలు టి. శ్రీదేవి సదానంద రెడ్డి డిమాండ్ చేశారు. గీతావాహిని ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా వికారాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఆషాఢ మాస భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు. దీని ముగింపు కార్యక్రమం మారుతీ నగర్ కాలనీలోని వైభవలక్ష్మి దేవాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతావాహిని వ్యవస్థాపకురాలు, అనంతగిరి (వికారాబాద్) జిల్లా అధ్యక్షురాలు తొడిగల శ్రీదేవి సదానంద రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి భగవద్గీతను చేర్చాలనే దృఢ సంకల్పంతో సనాతన ధర్మ పరిరక్షణకై ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. 8 సంవత్సరాల నుంచి వికారాబాద్ ప్రాంతంలోని పలు దేవాలయాలలో భగవద్గీత తరగతులను నిర్వహించి సుమారు వెయ్యి మంది మహిళలకు, 600 మంది విద్యార్థులకు భగవద్గీతను నేర్పించడం జరిగిందన్నారు. భగవద్గీతను జాతీయ గ్రంథంగా ప్రకటించి, దానిని బడి పిల్లల పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించి, దాని సారాంశం తెలుసుకుని, జీవితంలో ముందుకు ఎదగాలని సూచించారు. భవిష్యత్తులో కూడా భగవద్గీతకు సంబంధించిన అనేక కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భగవద్గీత జ్యోతిని ఇంటింటా వెలిగించాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కురుక్షేత్రంలో, అయోధ్యలో, యాదగిరిగుట్టలో, ముచింతల్లో సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించామని భవిష్యత్తులో ద్వారకలో, పూరి జగన్నాథ ఆలయంలో నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. అలాగే దశ సహస్ర గల గీత పారాయణం వచ్చే సంవత్సరంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వ ు ఎ ా త్ క ం కార్యక్రమాలకు మనసా, వాచా, కర్మణా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత వాహిని ఉపాధ్యక్షురాలు మొణిగారి లావణ్య, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, కోశాధికారి వరలక్ష్మి, కమిటీ సభ్యులు ఝాన్సీ లక్ష్మి, విజయ, నీరజ, మాధురి, సునీత, వరలక్ష్మి, స్వాతి, జోష్న, సరల, కరుణ, సుధా, నాగరాణి, సంజీవరాణి, సరిత, రజిత, లక్ష్మి, మమత, సుమ, మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, ఆలయ నిర్వాహకులు స్వరూప రమేష్, అర్చకులు విక్రమ్, మాజీ ఎంపీపీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు జీవిత బీమా పాలసీ కలిగి ఉండాలి

### ఎస్ఐ రమేష్ కుమార్




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17) ప్రతి ఒక్కరు జీవిత బీమా పాలసీ కలిగి ఉండాలని ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన మందుల శంకర్ దగ్గర గత సంవత్సరంలో ఎర్రం రాములు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 21, 805 వేల పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ తీసుకున్న 50 రోజుల లోపే కరెంట్ షాక్ తగిలి మరణించడం జరిగింది. నామిని అయినా ఎర్రం లక్ష్మికి 7 లక్షల 29వేల చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గురువారం జీవిత బీమా చెక్కుని స్థానిక ఎస్ఐ రమేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే ప్రతి నెల 3000 రూపాయలు పెన్షన్ రూపంలో 14 సంవత్సరాల పాటు మొత్తం 12 లక్షల 30000 ఇవ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరికి నిత్య అవసరాలు ఎంత అవసరమో జీవిత బీమా కూడా అంతే అవసరమని చెప్పారు. భారతదేశ జనాభా 150 కోట్లు దాటినప్పటికీ కేవలం 10 నుండి 12 శాతం మందికి మాత్రమే ఇన్సూరెన్స్ కలిగి ఉన్నారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇన్సూరెన్స్ గురించి తెలియక చాలామంది పాలసీలు చేయలేక పోతున్నారన్నారు. కావున ప్రతి ఒక్క వ్యక్తి ఏదైనా జీవితంలో ఒక పాలసీ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏజీఎం శ్రీనివాస్, రీజినల్ మేనేజర్ సురేష్, మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్, కంపెనీ ఎంప్లాయిస్, గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ కిందపడి వ్యక్తి దుర్మరణం..

### మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై,17):** మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చేగుంటకు చెందిన రాములు (55) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. ద్విచక్ర వాహనంపై కండ్లకోయ నుంచి చేగుంట వైపు ప్రయాణిస్తుండగా, పెట్రోల్ బంక్ వద్ద ఒక్కసారిగా ఓ వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో రాములు బైక్ సహా కిందపడిపోయారు.

అంతే సమయంలో వెనుక నుంచి వస్తున్న టీజీ 11టీ 1851 నంబర్ గల ట్యాంకర్ వారి తలపై నుంచి వెళ్లడంతో ఘటనా స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ట్యాంకర్ డ్రైవర్ సురేందర్ ఇచ్చిన వివరాల ప్రకారం, పెట్రోల్ బంక్ నుంచి బైక్‌ను ఢీకొట్టిన వాహనం కారణంగా ఈ విషాదం సంభవించినట్లు వెల్లడించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# రోడ్డుపై క్రయ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు

- పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్



రోడ్లపై అమ్మకాలు జరగవద్దని హెచ్చరిస్తున్న పంచాయతీ కార్యదర్శి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 17)**
రోడ్లపై కూరగాయల క్రయ విక్రయాలు చేయొద్దని, వాహనదారులకు ఇబ్బందులు కల్గించొద్దని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై కూరగాయలు అమ్ముతున్న వారివద్దకు వెళ్లిన ఆయన పలు సూచనలు చేశారు. కూరగాయలను మార్కెట్‌లో లేకపోతే ఇతర ప్రదేశాలలో అమ్మకాలు జరుపుకోవాలన్నారు. రోడ్లపై క్రయ విక్రయాలు చేస్తే వాహనదారులకు అంతరాయం కలుగుతుందని సూచించారు. ఇక నుంచి రోడ్లపై అమ్మకాలు చేపడితే గ్రామ పంచాయతీ సిబ్బందితో తీసివేయిస్తానని హెచ్చరించారు.

# బూచన్‌పల్లి పారిశుధ్యం అస్తవ్యస్తం

- వెలగని వీధిదీపాలు పట్టించుకొని కార్యదర్శి.
- ధర్నాకు దిగిన యువకులు.



మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై17) మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో గతరెండు నెలలుగా పారిశుధ్యం అస్త వ్యస్తంగా మారిందని,వీధి దీపాలు వెలగడం లేదనిస్పెషల్ అఫిసర్లు పట్టించుకోవడం లేదనీగామ యువకులు కొందరు ధర్నాకు దిగారు.మర్పల్లి మండల బిఆర్‌యస్ యూత్ అధ్యక్షుడు బి.మదూకర్ ఆద్వర్యంలో గురువారము ధర్నాకు దిగారు గత రెండు నెలలుగా గ్రామంలో పారిశధ్యం అస్త వ్యస్తంగా మారిందనీ స్పెషల్ ఆఫీసర్లు,గ్రామ కార్యదర్శికి ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదనీ గ్రామ యువకులు మదూకర్,గ్రామకమిటి అధ్యక్షుడు యాదగిరి ,మల్లేశ్,ఖలీల్,శివ,రాజురాజెందర్‌రెడి,రమేశ్,అనిలలక్ష్మన్,చిన్నా ,రవి,మోహన్, బక్కన్న,నర్సింములు తదితరుల పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

### అర్హులందరికీ ఇండ్లు అందివ్వడమే కాంగ్రెస్ సంకల్పం: భీమిడి జైపాల్ రెడ్డి



**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 17):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి అర్హునికి ఇండ్లు అందించే లక్ష్యంతో ముందడుగు వేస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి తెలిపారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్, సింగాయిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, హౌసింగ్ ఏఈ కమలాకర్, వార్డుల అధికారులు పురుషోత్తం, రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పారనంది బాల్ రాజు, మహమ్మద్ జాఫర్, సుతారగూడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, వజ్జల శేశాంత్, మాజీ కౌన్సిలర్ కోమటిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి అర్హుడికి రూ.5 లక్షలతో ఇండ్లను నిర్మించి ఇవ్వడం ద్వారా పేదల గృహ కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇది ఒక నిరంతర ప్రక్రియ. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇండ్లు మంజూరవుతాయి. గృహం రానివారు నిరాశ చెందాల్సిన అవసరం లేదు," అని పేర్కొన్నారు.

# ఆహ్లాదకరంగా అనంతగిరి గుట్టను తీర్చిదిద్దాలి...

## రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 17):** పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా అనంతగిరి గుట్ట ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు.గురువారం వికారాబాద్ జిల్లాలో సభాపతి పర్యటనలో భాగంగా అనంతగిరిగుట్ట పైన అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పట్టణ పార్క్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, పట్టణ కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణం పునః నిర్మాణం, బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుభూతి, సంతృప్తిని కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సుదీర్ఘ కాలంగా అవసరానికి వచ్చే నిర్మాణాలతో పాటు సదుపాయాలను నాణ్యతతో పకడ్బందిగా పట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆకుపచ్చ తెలంగాణ దిశగా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయల వ్యయం తో చేపట్టే వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ పునఃనిర్మాణ, బ్యాట్మెంటన్ కోర్టు పనులను నాణ్యత లోపము లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో వాసు చంద్రలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# దమ్మాయి గూడ.. ఆర్జీకే కాలనీలో శుభ్రత డ్రైవ్

## వంద రోజుల కార్యాచరణలో భాగంగా విస్తృత కార్యక్రమాలు




**కీసర,మేజర్ న్యూస్, (జూలై 17):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్జీకే కాలనీలో గురువారం పలు శుభ్రత, ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్. పుష్పలత ఆధ్వర్యంలో ఈ డ్రైవ్ నిర్వహించిన ట్లు అధికారులు తెలిపారు.కాలనీలో డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. తడి, పొడి వ్యర్థాల వేరు ప్రక్రియ, గృహస్థాయిలో కంపోస్టింగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జీవన శైలి మీద ప్రచారం చేశారు. మైక్ ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేశారు.

**మొక్కల పంపిణీ-శుభ్రత పనులు:**

ఈ సందర్భంగా 2550 పూల మొక్కలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. కాలనీలో రోడ్లపై పేరుకుపోయిన చెత్త, పొదలు తొలగించారు. భూగర్భ మురికినాళాలు శుభ్రం చేయడంతో పాటు ఓపెన్ డ్రెయిన్స్ నుంచి పూడిక తొలగించారు.

**ఏబీసీ, పాఠశాలల తనిఖీ:**

ఏబీసీ కార్యక్రమంలో భాగంగా మూక జంతువులకు స్టెరిలైజేషన్, టీకాలు వేశారు. వాణిజ్య లైసెన్సుల తనిఖీ చేశారు.అర్జీకే, కీసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్డే మీల్ వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ పరిస్థితులను పరిశీలించారు. భువన్ యాప్ ద్వారా ఆస్తుల నమోదు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి, డీఈఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నడి రోడ్డులో రచ్చ రచ్చకు పాల్పడిన బాధిత మహిళ...

## తాండూరులో బస్‌ను ఆపిన లేడీ




తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 17): తాండూరు పట్టణంలో గురువారం నాడు ఒక్క సంఘటనకు సంబంధించి ఒక్క మహిళ రోడ్డు పై రచ్చ రచ్చ చేసింది. బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన ఒక్క మహిళ తాండూరు టౌన్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ కు చేరుకొని చించొల్లి రూట్‌లో వెళ్లే బస్ లో సిటు కోసం పక్కనుండి తన చేతిలో ఉన్న పర్స్‌తో పాటు సెల్ ఫోన్ సిట్ పైన వేసింది. జనం రద్దిగా ఉండడంతో అందరితో పాటు బస్ ఎక్కింది. బస్ స్టేషన్ నుండి బయలు దేరి ఇందిరా చౌక్ వరకు రాగానే తన పర్స్, ఫోన్ పోహింది అని, అల్లరి చేస్తూ బస్ ను అపి బస్ ముందుకు వచ్చి బస్ ను నిలిపి వేసింది. అతి దగ్గర్లోనే ఉన్న పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని వివరాలు అడుగగా పర్స్, ఫోన్. పోహింది అని చెప్పారు. దొంగతనం జరిగితే పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలి అని చూచించడంతో గొడవ సద్దు మణిగింది. మహిళ పరిస్థితి చూసి పలువురు విచారం వ్యక్తం చేశారు.

# ప్రశాంత్ నగర్ కాలనీలో మౌలిక వసతులను కల్పించాలి అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి



**గండిపేట్, మేజర్ న్యూస్ (జులై17)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిప్రశాంత్ నగర్ కాలనీ వాసులు గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన కార్యాలయంలో కలసి కాలనీలో మౌలిక వసతులు ను కల్పించాలని వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి అధికారులకు ఫోన్ ద్వారా పలు సూచనలు చేసి వీలైనంత త్వరలో ప్రశాంత్ నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలోని రోడ్ నినీ 14 మార్కెట్ వెనక ల ఉన్న రోడ్డు ను వేయించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఎమ్మెల్యే వెంటనే సి సి రోడ్డును వేయడానికి 30లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే స్థానిక మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ కాలని వాసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. ఎన్నో రోజుల నుండి రోడ్డు మార్గం సరిగా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని నేటితో ఆ సమస్య పరిష్కారం అయ్యిందని వెల్లడించారు.

# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై17):** తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాలలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఏర్పాట్లపై గురవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే ఇంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం అత్యంత ప్రముఖమైన దేవాలయంగా అభివృద్ధి చెందనున్నందున, బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు,త్రాగునీరు సరఫరా, ట్యాంకర్లు ఏర్పాటు,సీసీ రోడ్ల నిర్మాణం, పార్కింగ్ సౌకర్యం,భద్రతా పరంగా పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ వాణి, ఆలయ చైర్మన్ రెడ్డిగల్ల రత్నం, ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగం ఏఈ, మున్సిపల్ డిఈ,ఏఈ దేవాదాయ శాఖ అధికారి , తదిత రులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా పార్టీని బలోపేతానికి కృషి చేయాలి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



రామచంద్ర రావును మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 17): సంస్థాగతంగా బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కందుకూరు మండల బీజేపీ సీనియర్ నాయకులు బల్గూరి అమరేందర్ సాగర్ గురువారం రాష్ట్ర అధ్యక్షుని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని అధ్యక్షులు సూచించినట్లు అమరేందర్ తెలిపారు. అధ్యక్షుని కలిసి వారిలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

● తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కూర సంగమేశ్వర్ ● మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూలై17):** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కూర సంగమేశ్వర్ అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మండలంలోని గురువారం పలు పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కూర సంగమేశ్వర్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు జమ చేసిన జిపిఎఫ్ డబ్బులలో పాక్షిక ఉపసంహరణ చేసుకున్న వారికి మరియు అంతిమ చెల్లింపులను వెంటనే చెల్లించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, మిగిలిన నాలుగు డి ఎ లను ప్రకటించాలని, నగదు రహిత హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని, పదివేల ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం పోస్టులు పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని, జిహెచ్‌ఎం ప్రమోషన్లతో పాటు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ కల్పించాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు జమ చేయాలని, సర్వ శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు మరియు మండల వనరుల కేంద్రంగా పనిచేస్తున్న సిబ్బందికి మినిమం టైం స్కేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్, సంతోష్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు బస్వరాజు మరియు మండల కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బీటీ రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు....

● కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం ● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**పూడూర్, మేజర్ న్యూస్ (జూలై 17):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎన్మేపల్లి, మన్నెగూడ, గోంగుపల్లి తదితర గ్రామాలలో పర్యటించి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు, బీటీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరూ త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల రూపురేఖలు మారుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 18 నెలల్లోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ప్రతి పల్లెకు,బీటీ రోడ్డు ఇందిరమ్మ ఇల్లు తోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు.అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యే విధంగా నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, పరిగి ఏఎంసీ చైర్మన్ పరశురాం రెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి ,డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి ,పెంటయ్య, నాయకులు నరసింహారెడ్డి, షకీల్, అజీమ్ పటేల్, బాదం శ్రీనివాస్ గుప్తా ,శ్రీనివాస్ ,కృష్ణరాములు, గోపాల్, అనంతయ్య, మహిళా నాయకురాలు బాలమని, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో 2 బీహెచ్కే హౌసింగ్‌పై సమీక్ష

● ఈ వారం లోగా మిగిలిన 974 ఇండ్ల కేటాయింపు పూర్తిచేయండి: కలెక్టర్ మను చౌదరి
● నిర్మాణంలో ఉన్న 6,880 ఇండ్లు మూడునెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 17):** జిల్లాలో డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మాణం పూర్తికానీ ఇండ్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరీ మాట్లాడుతూ, "జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 30,068 ఇండ్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 29,094 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాం. మిగిలిన 974 ఇండ్ల కేటాయింపును ఈ వారం లోగా పూర్తిచేయండి" అని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక, ఆధారాలు, అవసరమైన పత్రాలు పూర్తిచేసి వ్యవస్థబద్ధంగా కేటాయింపు జరగాలని సూచించారు.అలాగే, వివిధ దశలలో ఉన్న 6,880 ఇండ్ల నిర్మాణాలను వచ్చే మూడు నెలల్లోపే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులపై ప్రగతి నివేదికలను ప్రతివారము సమర్పించాల ని, వాస్తవికంగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించి నిర్మాణ నాణ్యతపై దృష్టి పెట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జీహెచ్ఎంసీ హౌసింగ్ ప్రాజెక్టుల ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ, ఆర్ అండ్ బీ విభాగం, హౌసింగ్ శాఖకు చెందిన అధికారులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ బోనాల సందర్భంగా ఈటల రాజేందర్ దర్శనం

మేడ్చల్ కిందిబస్తిలో ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ సభ్యుల సన్మానం



నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా ఈటల రాజేందర్..కు సన్మానం

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 17):**మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిందిబస్తి శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గురువారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మామిళ్ళ నర్సింగ్ రావు, సాకరబోయిన వెంకటేష్, నడికొప్పు దర్శన్, బాలమల్లేష్‌లు ఈటల రాజేందర్‌కు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ప్రేమ్, మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీధర్ గుప్త, రాష్ట్ర బీజేపీ నేతలు పాతూరి సుధాకర్ రెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, మున్సిపాలిటీ నాయకులు లవంగ శ్రీకాంత్, సర్వేశ్వర రెడ్డి, మహేష్ గౌలికర్, బొజ్జ వంశీ రెడ్డి, పురుషోత్తం, పికెట్ మల్లికార్జున్, ఎల్లంపేట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా ప్రయత్నాల నుంచి స్మశాన భూమిని కాపాడండి : ముదిరాజ్ సంఘం



స్మశాన వాటికను రక్షించాలని తహాశిల్దార్‌కు వినతి..

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 17):**
కీసర మండలంలోని సర్వే నం.9లో ఉన్న ముదిరాజ్ కులస్తుల స్మశాన భూమిని కబ్జాదారుల నుంచి రక్షించాలని ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.వారు తెలిపిన ప్రకారం, పక్క భూమి యజమానులు పాత సమాధులను తవ్వి ధ్వంసం చేసి, భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. స్థానికులు లోపలికి వెళ్లకుండా గేటు వేసి తాళం వేసారని తెలిపారు.స్మశాన భూమికి హద్దులు నిర్ణయించి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నేడు తాండూరులో నియోజకవర్గం స్థాయి

## ఇందిరా మహిళశక్తి సంబరాలు...

పాల్గొననున్న ఎమ్మెల్యే బుయ్యని, తదితరులు



తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 17):తాండూరు పట్టణంలోని సాయిపూర్ లో గల తులసీ గార్డెన్‌లో నేడు శుక్రవారం నాడు తాండూరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళశక్తి సంబరాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.నేడు ఉదయం పదకొండు గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. డ్వాక్రా మహిళ సంఘాలకు చెక్ ల పంపిణీ,తదితర కార్యక్రమలు నిర్వహించనున్నారు. ఇందిరా మహిళల, సంఘాలతో పాటు గ్రామ కమిటీ సభ్యులు,పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరుకానున్నారు.ఈ కార్యక్రమం అనంతరం బషీరాబాద్ లో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

# ఆర్కపల్లి సర్పంచ్ కుర్చీ ఎవరిని వరించునో..!

- మరో వారం రోజుల్లో స్థానిక ఎన్నికల నిర్వాహణపై ఈ.సి, ప్రభుత్వం ద్వారా స్పష్టత వచ్చే అవకాశం నేపథ్యంలో మండలంలో ఊపందుకున్న ఎన్నికల సందడి
- రిజర్వేషన్ల ఖరారుపై ఉత్కంఠ కొనసాగుతున్నా..ఓటర్లను మచ్చికచేసుకునే ముమ్మర ప్రయత్నంలో వివిధ సామాజికవర్గాల ఆశావాహులు



సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్‌కు చెందిన ఆశావాహులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం పక్కనబెడితే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఒక పర్యాయం బిసి సామాజికవర్గానికి, మరో పర్యాయం ఎస్సీ సామాజికవర్గానికి రిజర్వ్ కాబడ్డ మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ పదవి ఈ దఫా ఎన్నికల్లో సామాజికవర్గానికి దక్కుతుందోనన్న ఉత్కంఠ స్థానికుల్లో నెలకొంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 2677 జనాభా కలిగి ప్రస్తుతం అందుకు సుమారు 15శాతం పెరిగిన జనాభాతో పాటు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల నాటికి 1235 పురుష ఓటర్లు, 1145 మహిళా ఓటర్లు మొత్తంగా 2380 ఓటర్లు కలిగిన ఈ ఆర్కపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ పదవి దక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్‌తో పాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు ఆశావాహులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాగా స్థానిక ఎన్నికలు, రిజర్వేషన్ల ఖరారుపై కమీషన్ నుండి గాని, రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని, సంబంధితశాఖల అధికారుల నుండి గాని నేటికి ఎలాంటి స్పష్టత ఇవ్వరాకున్నాగాని ఆర్కపల్లి గ్రామ సర్పంచ్ స్థానం జనరల్‌కు రిజర్వ్ అయితే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డితో పాటు బిసికి రిజర్వ్ అయితే మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఆర్కపల్లి మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్ ప్రజాపతిలే కాకుండ రిజర్వేషన్ బిసి అయినా, జనరల్ అయినా కాంగ్రెస్ నాయకులు ముకురోజు కృష్ణాచారిలు సర్పంచ్ బరిలో ఉంటున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఈ గ్రామ సర్పంచ్ బరిలో బిఆర్ఎస్‌కు చెందినవారు ఎవరు ఉంటున్నారనేది క్లారిటి లేకపోగా జనరల్‌కు రిజర్వ్ అయితే బిజెపికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆకుతోట జగన్‌మోహన్ గుప్త, బీసికి రిజర్వ్ అయితే ఆ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు కాస పర్వతాలు కురుమ, బిజెవైఎం నాయకులు జమలాపురం రాంకిషన్‌లు, ఎస్సీకి రిజర్వ్ అయితే బిజెపి నాయకులు ఆదిమల్ల గిరి సైదులు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉంటున్నట్లు తెలిసింది. వీరే కాకుండ ఆయా పార్టీలకు చెందిన మరికొందరు సైతం సర్పంచ్ బరిలో ఉండేందుకు ఉద్యుక్తులవుతున్నట్లు సమాచారం. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఒకవైపు రిజర్వేషన్ల ఉత్కంఠ కొనసాగుతుండగా మరోవైపు సర్పంచ్ బరిలో నిలువాలనుకుంటున్న ఆయా పార్టీలకు చెందిన ఆశావాహులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామపంచాయతి పరిధిలో ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా, మరెవరికి ఆపద వచ్చినా టక్కున ఆశావాహులైన వారు అక్కడికి చేరుకొని ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నం సాగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా వుండగా ముందు గ్రామపంచాయతిలకు ఎన్నికలు నిర్వహిస్తారా లేక ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకా అన్నది నేటికి స్పష్టత లేకపోయినప్పటికి ఎలాగైనా సర్పంచ్ సాబ్ అనిపించుకోవాలన్న ఆశ, ఆతృతతో మండలంలోని వివిధ గ్రామాల ఆశావాహులు తమ భూములు, ఆస్థులను ప్రైవేటు వ్యక్తుల వద్ద మోర్టిగేజ్ చేసి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి నిల్వచేసుకున్నట్లు వినికిడి. ఏది ఏమైనా మాడ్గుల మండలంలో మేజర్ గ్రామపంచాయతి అయిన ఆర్కపల్లి సర్పంచ్ పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ గ్రామస్థుల్లో నెలకొంది.



ఆర్కపల్లి సర్పంచ్ బరిలో నిలువాలనుకుంటున్న బిజెపికి చెందిన ఆశావాహులు

# కేశ్యానాయక్ ఫౌండేషన్ సేవలు అభినంధనీయం

– పల్లెతాండ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం శశికళ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17): ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యార్థులకు తోడ్పాటునందిస్తున్న కేశ్యానాయక్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినంధణీయమని మాడ్గుల మండలం పల్లెతాండ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్. శశికళ అన్నారు. పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషితో పాటు కేశ్యానాయక్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిదన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలం పల్లెతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం కేశనాయక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు, డిక్షనీరిలు, విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఫౌండేషన్ వ్యవస్థాపకులుసూర్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్ శశికళ, అందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణమూర్తి, అందుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, కూభ్యతాండ ఎంపిపిఎస్ హెచ్‌ఎం వనజ, ఎంపిపిఎస్ ఆశిరెడ్డిపల్లి హెచ్‌ఎం మేరి సుమలతలతో పాటు ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, కేశ్యానాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యానాయక్‌లు విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, డిక్షనీరిలు, విద్యా సామాగ్రి పంపిణీచేశారు. అనంతరం హెచ్‌ఎం శశికళ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులందరికి విద్యా సామాగ్రి, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన కేశ్యానాయక్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె. నానునాయక్, వి. హూన్యనాయక్, చంప్లీబాయి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుకుంటలో చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 17): కడ్తాల్ మండలం ముచ్చర్ల గేట్ సమీపంలోని కానుగుల కుంటలో ఈనెల16న చేపల వేటకు వెళ్ళి 45 యేండ్ల వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల అంజయ్య (45) ఈనెల 16న అదే గ్రామానికి చెందిన శ్రీను, కృష్ణయ్యలతో కలిసి కానుగుల కుంటలో చేపలు పట్టేందుకు వెళ్ళి సాయంత్రం సుమారు 5గంటల సమయంలో అంజయ్య ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతైనట్లు సి.ఐ తెలిపారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బంధువులు వెళ్లి నీటిలో గాలించినప్పటికి రాత్రి సమయం వరకు అంజయ్య మృతదేహం దొరకలేదని, ఈ మేరకు సమాచారం అందుకున్న కడ్తాల్ ఎస్.ఐ వరప్రసాద్, పోలీసు సిబ్బంది, మహేశ్వరం ఫైర్ సిబ్బంది గురువారం గజ ఈతగాళ్లతో చెరువుకుంటలో గాలించి అంజయ్య మృతదేహాన్ని బయటకి తీయడం జరిగినదని సి.ఐ తెలిపారు. మృతునికి భార్య శమంత, ముగ్గురు కుమార్తెలు కాగా ఇద్దరికి వివాహాలు జరిగి మరో కుమార్తె వివాహానికి ఉన్నట్లు, మృతుని అల్లుడు కుంటోల్ల కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి.ఐ గంగాధర్ తెలిపారు.

## మాజీ ఎంపిటిసి కుమార్తెకు విజయడైరీ చైర్మన్ ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17): మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లి మాజీ ఎంపిటిసి గడ్డం మమత సంజీవ్‌రెడ్డి దంపతుల కుమార్తే వర్షితకు విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ శివారులోని బొంగుళూరు గేట్ ప్రమిద గార్డెన్‌లో మాజీ ఎంపిటిసి గడ్డం మమత, సంజీవరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శుభకార్యానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత, మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి హాజరై వర్షితను ఆశీర్వదించి, సంజీవరెడ్డి దంపతులను అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు వారు వివరించారు.

## ప్రమాదంలో గాయపడ్డ సాల్వాచారికి రేణురెడ్డి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 17) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తల్లోజు సాల్వాచారి సూర్యకళా దంపతుల తమ కుమార్తె అనురాధపై చదువులకు విజయవాడలోని ఓ కళాశాలలో చేర్పించి తిరిగి స్వగ్రామానికి రావడానికి విజయవాడ బస్టాండ్‌కు కాలి నడకన వస్తుండగా అటునుండి బైక్ వస్తున్న వ్యక్తి వీరిని బలంగా డీకొట్టడంతో సాల్వాచారి కాలు, చేయి, విరిగి ఒక కన్ను డ్యామేజ్ అయ్యి, తలకు బలంగా గాయాలయ్యాయి. సాల్వాచారి బార్య సూర్యకళకు ఒక కాలు ఒక చెయ్యి విగయని వారి కుమార్తె అనురాధకు స్వల్ప గాయాలయ్యాయని కాంగ్రెస్ నాయకులు గాదే రేణురెడ్డి తెలిపారు. సాల్వాచారి కుటుంబానికి జరిగిన ప్రమాధ విషయం తెలుసుకున్న గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవాడ చేరుకొని బాదితులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగినది. బాదిత కుటుంబానికి చికిత్స నిమిత్తం గాదే రేణు రెడ్డి 10వేల రూపాయలు, శెట్టి రాజశేఖర్ 5వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రేణు రెడ్డి, మ్యాక శ్రీనివాస్ రెడ్డి, శేట్టి రాజశేఖర్, ఏదుల మచ్చందర్, మట్ట అంజయ్య, కల్వ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలు, జిరాక్స్ సెంటర్లను తనిఖీ చేసిన తహసీల్దార్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 17): కడ్తాల్ మండల కేంద్రంలోని వివిధ జిరాక్స్ సెంటర్లు, మీసేవా కేంద్రాలను గురువారం కడ్తాల్ తహసీల్ధార్ ముంతాజ్‌బేగం గిర్ధవరుతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి దరకాస్తుదారులు, ప్రజల నుండి అధిక రుసుము వసూలు చేసే మీసేవా కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులను విచారించి వారు దరఖాస్తు చేస్తున్న అప్లికేషన్లకు సంబంధించి చెల్లిస్తున్న ఫీజు వివరాలను తహసీల్ధార్ అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అధికముగా వసూలు చేస్తున్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని దరకాస్తుదారులకు ఆమె సూచించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్లపై అధిక రుసుము వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో డాక్యుమెంటేషన్ సెంటర్ నిర్వాహకులను భవిష్యత్తులో అట్టి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్ధార్ హెచ్చరించారు.

# రెండు ఏళ్లుగా చైర్మన్ పదవి ఖాళీ

▸▸ వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమించేది ఎప్పుడు..? ▸▸ ధారూర్, మర్పల్లి చైర్మన్‌ల నియమాకం చేశారు.. వికారాబాద్‌ను మరిచారు..

▸▸ రెండు ఏళ్లుగా కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ అధికారుల పాలన ▸▸ త్వరలో స్థానిక ఎన్నికలు...! వికారాబాద్ చైర్మన్ నియమాకం

ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం...!



వికారాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయం.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 17):** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గత పాలకవర్గం ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు నూతన చైర్మన్‌ను నియమించలేరు. గత రెండు ఏళ్ల నుండి నేటి వరకు నూతన పాలకవర్గాన్ని నియమించకపోవడంతో రైతుల సమస్యలను పరిష్కరించే నాథుడే కరువయ్యారు. ధారూర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌లను నియమించి దాదాపు 6 నెలలు అవుతుంది. కాని వికారాబాద్ కేంద్రంలో గల వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమించడానికి ఇంకా మంచి రోజులు రాలేవా..? అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాలకవర్గాన్ని నియమించకపోవడంతో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో నేటికీ అధికారుల పాలననే కొనసాగుతుంది. 2023- సెప్టెంబర్‌లో గత చైర్మన్ పదవి కాలం ముగియగా 2025 సెప్టెంబర్ అంటే మరో రెండు నెలలు గడిస్తే మార్కెట్ కమిటీ చైర్మన్ నియమించక రెండేళ్లు కావస్తున్నా... ఇప్పటి వరకు నూతన పాలకవర్గం ప్రస్థావన ఎక్కడ కనిపించకపోవడం విడ్డూరం. దీంతో పాలకవర్గాన్ని ఎందుకు నియమించడం లేదని పాలకులపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురు, నలుగురు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు పార్టీ పెద్దలతో పైరవీలు చేశారు. ప్రభుత్వం బీసీ వర్గానికి రిజర్వేషన్ కేటాయించడంతో వికారాబాద్‌లోని పలువురు బీసీ వర్గ నాయకులు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అందులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్‌ముదిరాజ్ పేరు బాగా వినిపించింది. దాదాపు అతనికే చైర్మన్ పదవి దక్కుతుందనే వార్తలు వినిపించాయి. కాని అంతలోనే కొందరు సీనియర్ నాయకుల నుండి వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఆ నియమాకానికి బ్రేక్ పడినట్లు వార్తలు వినిపించాయి. అప్పటి నుండి చైర్మన్ నియమాకం పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విశేషం.

**త్వరలో స్థానిక ఎన్నికలు... చైర్మన్ నియమాకం ఆలస్యం..!**

వికారాబాద్‌లో ప్రస్తుతం ఎక్కడ కూడా చైర్మన్ నియమాకం ప్రస్థావన వినిపించడం లేదు. గత ఏడాది క్రితం జరిగిన హడావుడి ఇప్పుడు ఎక్కడ కనిపించడంతో చైర్మన్ నియమాకం ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కసరత్తు చేస్తుంది. త్వరలో స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయితే వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమాకం ఇంకా సమయం పట్టే ఆస్కారం ఉంది. వికారాబాద్‌లో ఇప్పుడిప్పుడు అయితే చైర్మన్ నియమించే పరిస్థితులు లేనట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ పెద్దలు చైర్మన్ నియమాకంపై దృష్టి పెట్టి నూతన పాలకవర్గానికి త్వరలో శ్రీకారం చుడతారా... లేదా ఇంకా సమయం తీసుకుంటారా వేచి చూడాల్సిందే..

# అడ్డంగా దొరికిన అవినీతి విలేకరులు

▸▸ ఘట్కేసర్‌లో గృహ నిర్మాణ యజమానిని బెదిరించి డబ్బు డిమాండ్ చేసిన ముగ్గురు విలేకరులపై కేసు నమోదు

▸▸ ఫోన్ సంభాషణలు, వాట్సాప్ మెసేజ్‌ల ఆధారంగా బుక్కయిన దుండగులు

ఘట్కేసర్, మేజర్ న్యూస్ జూలై జూలై 17:
పత్రికల్లో వార్త రాస్తామంటూ భయపెట్టి డబ్బు వసూలు చేయాలని యత్నించిన ముగ్గురు ప్రైవేట్ విలేకరులు చివరకు బలయ్యారు. ఘట్కేసర్‌కు చెందిన ఓ గృహ యజమానిని వేధింపులకు గురిచేసి డబ్బు డిమాండ్ చేసిన ఘటనపై బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది. డబ్ల్యు ఎస్ కాలనీ సమీపంలోని ఓ గృహ యజమాని పడకంటి నరసింహాచారి (45) తన ఇంటిపై మరొక అంతస్తు నిర్మాణం చేపట్టాడు. ఈ విషయం తెలిసిన ముగ్గురు విలేకరులు - వేణు, కార్తీక్, సుందర్ - ఈ నెల 4వ తేదీన అక్కడికి వెళ్లి తమను విలేకరులమని పరిచయం చేసుకున్నారు. వీరిలో వేణు తాను ఓ ప్రైవేట్ ఛానల్‌కి రిపోర్టర్ అని, ఘట్కేసర్ ఉమ్మడి మండల ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రెసిడెంట్ అని చెప్పుకున్నాడు. తన వెంట కార్తీక్, సుందర్‌లను తీసుకొచ్చి యజమానిని ముట్టడించాడు. నిర్మాణానికి అనుమతి లేదని బెదిరించి, విషయం పత్రికల్లో రాకూడదా ఉండాలంటే ఒక్కొక్కరికి ?10 వేలు చొప్పున మొత్తంగా ?30 వేల డిమాండ్ చేశారు. దీనిపై నరసింహాచారి తాను జీ౦2 అనుమతి పొందినట్టు, అధికారులను మౌఖికంగా కూడా సమాచారం ఇచ్చానని వివరించినా వినకుండా డబ్బు కోసం ఒత్తిడి కొనసాగించారు.
మరో రోజు నుంచి సుందర్ అనే వ్యక్తి నెంబర్ 95507 30645 ద్వారా నరసింహాచారికి వరుసగా వాట్సాప్ మెసేజ్‌లు పంపుతూ... “ఈ వార్త రేపు వస్తుంది... మా నాయకుడు ఒప్పుకోవడం లేదు... తొందరగా సెటిల్ అవ్వండి” అంటూ బెదిరింపులు చేశాడు. దీనితో బాధితుడు ముందుగానే వారి సంభాషణలు ఫోన్‌లో రికార్డ్ చేసి, వాట్సాప్ సందేశాలను భద్రపరచుకున్నాడు. వేధింపులు మితిమీరడంతో బుధవారం నరసింహాచారి ఘట్కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అందులో ముగ్గురు విలేకరులు తనను బెదిరించి డబ్బు వసూలు చేయడానికి యత్నించినట్లు స్పష్టమైన ఆధారాలతో తెలిపాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి...

– తహసీల్దార్‌కు పిర్యాదు చేసిన మారేపల్లితండా వాసులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 17):**
ప్రభుత్వ భూమిని కాపాడాలంటు పెద్దేముల్ మండల మారేపల్లితండా వాసులు గురువారం పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు పిర్యాదు చేశారు. మారేపల్లితండా శివారులో ప్రభుత్వ గ్రామ కంఠం భూమి ఉంది. అట్టి భూమిని కొంత మంది రాజకీయ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు పాట్లు చేసి విక్రయాలు చేస్తున్నారు.కొనుగోలు చేసిన వారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయుటకు మార్కోట్ వేస్తున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు అట్టి భూమిపై విచారణ చేపట్టి గ్రామ కంఠ భూమిని కాపాడాలని తండాకు చెందిన మాజీ సర్పంచ్ పాండు నాయక్, మేతిలాల్, రవి, రాములు, అశోక్,వెంకటేష్‌తో పాటు పలువురు



పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు పిర్యాదు చేస్తున్న మారేపల్లితండా వాసులు

పెద్దేముల్ తహసీల్దార్‌కు విన్న వించారు.ఇట్టి భూమి పై వెంటనే విచారణ చేసి కాపాడాలని, లేదా జిల్లా కలెక్టర్‌కు, సబ్ కలెక్టర్‌లకు పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జులై 17):** కొత్త రేషన్ కార్డులతో పాటు పాత కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రేషన్ కార్డులను శుక్రవారం ఓ పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్ మండలంలో నూతన రేషన్ కార్డులు 462, సభ్యుల పేర్ల నమోదు 2,881 మంజూరైనట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కదా కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలి



**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 17):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు నెలల నుండి వేతనాలు రావడంలేదని ప్రభుత్వం వెం టనే వేతనాలను ఇవ్వాలని అన్నారు.ప్రతి గురువారం ఎంపీడీవో కార్యాల యంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిగే వారపు సమావేశాన్ని బైకట్ చేసి ఎంపీవో షఫీఉల్లా ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందు లకు గురవుతున్నామని ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాల న్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులు సరికావు

మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 17):** ఒక ప్రతిపక్ష ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా అని ప్రశించారు. ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## పుట్టిన రోజున వాటర్ బాటిల్స్ పంపిణీ



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 17):**
దోమ మండలపరిధిలోని పాలెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్, శ్రీజ దంపతుల కుమారుడు వేదాన్ష్ గౌడ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా పాలెపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. న్యాయవాది ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు గాను వాటర్ బాటిల్స్ అందించామన్నారు. ఎదుటి వారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిదన్నారు. అందుకే తమ వంతుగా ఈ చిన్న సహాయం చేశామన్నారు. 60 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం సంతోషకరం అని పాఠశాల హెచ్‌ఎం. రామచంద్ర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, నర్సిములు గ్రామస్తులు లక్ష్మయ్య, ప్రవీణ్, మణికంఠ, చందు, మహేష్, నాగరిగారి నర్సిములు, వెంకటేష్ పాల్గొన్నారు.

# రూ.8. 9 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 17): కొత్తూరు మండలం మక్తగూడ గ్రామ శివారులోని వాగు వంతెన నుండి తిమ్మాపూర్ రైల్వే గేట్ వరకు, అదేవిధంగా నానాజీపూర్ అప్రోచ్ రోడ్ వరకు 8కోట్ల 9లక్షల రూపాయల నిధులతో చేపట్టే బిటిరోడ్డు నిర్మాణ పనులకు గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులు బాగున్నప్పుడే గ్రామం మొదులకొని పట్టణాల వరకు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కొత్తూరు, శంషాబాద్ మండలాలకు కలిపే పిల్లోనిగూడ, మక్తగూడ, నానాజీపూర్ అప్రోచ్ రోడ్ ను 8కోట్ల 9లక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సి.ఆర్.ఆర్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, శంషాబాద్ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుకట్ట మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 17):కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కాశన్నకుంట చెరువు కట్ట మరమ్మత్తు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కాశన్న కుంట చెరువులో నీరు ఎక్కువై ఓవర్ ఫ్లో అవుతుండటంతో చెరువు కట్ట తెగిపోకుండా కట్టను వెడల్పు చేసి నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు మరమ్మత్తు పనులను చేపట్టినట్లు తెలిపారు. చెరువుకట్ట మరమ్మత్తుల కోసం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధుల నుండి 48లక్షల30 వేల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్‌గౌడ్, మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్, , కౌన్సిలర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా అవకాశం వస్తే ప్రజలందరికి అండగా వుండి అభివృద్ధి చేస్తా

**– కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు జఠావత్ లాలునాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17): రాబోవు గ్రామపంచాయతి ఎన్నికల్లో అవకాశం వస్తే పల్గుతాండ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ఇదే గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం మొదలు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవిలు ఉండగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో పల్గుతాండ సమగ్రాభివృద్ధికి శాయశక్తుల కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ స్థానిక ఎన్నికల నిర్వాహణకు కసరత్తు వేగవంతం చేసిన నేపథ్యంలో గురువారం లాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సర్పంచ్‌గా బరిలో నిల్చేందుకు రిజర్వేషన్ అనుకూలిస్తే తాను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని శివారు తాండాలైన జంగవాల్యతాండ, పడమటితాండలకు బిటిరోడ్ల నిర్మాణంతో పాటు ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ఉమ్మడి ఆర్కపల్లి గ్రామపంచాయతి లో ఉన్న పల్గుతాండ గత ప్రభుత్వహాయంలో కొత్త గ్రామపంచాయతిగా ఏర్పాటైనప్పటికి అప్పటి ప్రభుత్వ ఉదాసీనత వల్ల నేటికి కొత్త గ్రామపంచాయతి భవనం లేదన్నారు. పల్గుతాండ గ్రామపంచాయతి అభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొత్త భవనం మంజూరు చేయించడంతో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని లాలునాయక్ వివరించారు.

# గీతాకార్మికుడికి బీసికమీషన్ మాజీ సభ్యులు ఆచారి, గౌడసంఘం నాయకుల నివాళి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 17): మండలం నల్లవారిపల్లి గ్రామానికి చెందిన గీతాకార్మికుడు గజ్జ చంద్రయ్యగౌడ్ ఇటీవల గ్రామసమీపంలో కల్లుగీతకు వెళ్ళి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కిందపడి తీవ్ర గాయాలకు గురై హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈమేరకు గురువారం నల్లవారిపల్లిలో నిర్వహించిన అంత్యక్రియలకు మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, గౌడసంఘం నాయకులతో కలిసి కంఠమహేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బాలమోని రవికుమార్‌గౌడ్ హాజరై చంద్రయ్యగౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మృతుడి భార్య గజ్జ సత్తెమ్మ కుమారులు తానయ్య, శివగౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చంద్రయ్యగౌడ్ మృతదేహాన్ని జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, సీనియర్ నాయకులు తేలుకుంట్ల సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షులు ఈర్లపల్లి మధులతో కలిసి సందర్శించిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించినవారిలో గౌడసంఘం నాయకులు కేశమోని శ్రీనివాస్‌గౌడ్, గౌని నిరంజన్‌గౌడ్, గజ్జ కృష్ణయ్యగౌడ్, బాలమోని కృష్ణయ్యగౌడ్, అల్వాల సత్యంగౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూలై 17) : మారుమూల గ్రామాలలో ప్రతిపభగల క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తెస్తారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ చెప్పారు, గురువారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సి సీహ్మా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసినట్లు నరసింహ తెలిపారు. హైదరాబాదులోని స్పోర్ట్స్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఏడాది పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా అమనగల్లు, కడ్తాల్, మండల కేంద్రాలలో స్పోర్ట్స్,మినీ స్టేడియాలు ఏర్పాటుచేసి ప్రతిభ గలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వ పరంగా చేయూతనందించి ప్రోత్సహించాలని రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ కు వివరించి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

# నిరుద్యోగుల నుండి దరఖాస్తుల స్వీకరణ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 17) వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చర్ అకాడమీ, మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడుగుల, కడ్తాల్, తలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు, గ్రామాలలో కలాం ఎక్సలెన్స్ ఆప్ ట్యూషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ గురువారం తెలిపారు. ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ, యువకుల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు, నిరుద్యోగులు తమ సొంత గ్రామాలలో కలాం ట్యూషన్ కో-ఆర్డినేటర్, క్లస్టర్ కో-ఆర్డినేటర్లుగా విధులు నిర్వర్తించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు దారులు పూర్తి బయోడేటా అందజేయాలని కోరారు, 25వ తేదీ కల్వకుర్తి అక్షర వనంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మృతదేహాన్ని వెలికితీసిన గజీతగాడికి సి.ఐ, ఎస్.ఐల సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 17): కడ్తాల్ మండలం ముచ్చర్ల గేట్ సమీపంలోని కానుగుల కుంటలో ఈనెల 16న చేపల వేటకు వెళ్ళి గల్లంతైన కందుకూరు మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల అంజయ్య మృతదేహాన్ని కుంట నీటిలో నుండి ధైర్యసాహసాలతో వెలికితీసిన గజ ఈతగాడు ఉట్లపల్లి గ్రామానికి చెందిన యాదయ్యను గురువారం కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్‌లు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గజీతగాడు యాదయ్యను శాలువాలతో సత్కరించి నగదు ప్రోత్సాహకం అంద జేశారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదాల బారినపడ్డప్పుడు ధైర్యసాహసాలు చూపే యువతకు పోలీసువారి నుండి తగిన ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉట్లపల్లి గ్రామస్థులు, కడ్తాల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీహెచ్‌ఓగా తిరుపతిరెడ్డి ఎంపిక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జూలై 17ఉత్తమ ఎంపీహెచ్‌ఓ గా ఆమనగల్లు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న తిరుపతిరెడ్డి జిల్లాస్థాయిలో ఎంపికయ్యారు. విధి నిర్వహణలో వారికి కేటాయించిన విధులలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాలు మెమెంటోలు అందచేసినట్లు జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకొని గురువారం కామినేని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రధానోత్సవం లో ఉత్తమ ఎంపీఈవో గా ఎన్నికైన తిరుపతిరెడ్డిని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, ఉప అధికారి గీత, ప్రోగ్రాం అధికారులు మెమొంటో, ప్రశంసా పత్రాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.